ప్రజాశక్తి

గురువారం 20 ఫిబ్రవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

బాబు రాకతో మిర్చి ధరల పతనం

- గుంటూరు మిర్చియార్డు వద్ద పర్యటనలో జగన్ విమర్శ
- నియంత్రణ లేక తోపులాట - రైతులతో ముక్తసరిగా చర్చ
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతి లేకున్నా పర్యటనపై కేసు
- విధులకు దూరంగా పోలీసులు - మఫ్టీలో నిఘా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ధరల్లేక, పంటను కొనేవారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మిర్చి రైతులను కలుసుకునేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్ బుధవారం గుంటూరు మిర్చి యార్డుకు వచ్చారు. జగన్ రాకతో రైతులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో తరలి రావడంతో మిర్చి యార్డు కిక్కిరిసింది. పోలీసులు లేకుండా జగన్ పర్యటన ప్రశాంతంగా ముగిసింది. తాడేపల్లి నుంచి గుంటూరు వరకు పోలీసు బందోబస్తు లేకుండా జగన్ కాన్వాయ్ గుంటూరు చేరుకుంది. మిర్చి యార్డు పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవడంతో అటు నరసరావుపేట, ఇటు చిలకలూరిపేట వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అయితే జగన్‌ను చూసేందుకు రైతులు, వైసిపి అభిమానులు భారీగా వచ్చారు. ఆయన్ను వాహనం నుంచి దిగనీయకుండా భారీగా గుమికూడటంతో ఆయన యార్డులో లోపలికి రావడానికి, రైతులతో మాట్లాడేందుకు 30 నిమిషాలు పట్టింది. వైసిపి వాలంటీర్లు, యువకులు జగన్‌కు రక్షణగా నిలిచారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడేందుకు కూడా జగన్‌కు పూర్తిగా అవకాశం దక్కలేదు. కేవలం కొద్దిమందితో మాట్లాడి వెనుదిరిగారు. ప్రధానంగా పోలీసులు నియంత్రణ లేకపోవడం వల్ల యువకులు తోసుకుని జగన్ వద్దకు వస్తుండటం, వారిని ▶ 2లో





కోడ్ ఉల్లంఘనపై కేసు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అనుమతి తీసుకోకుండా కేవలం సమాచారం ఇచ్చి వైఎస్ జగన్ మిర్చి యార్డుకు వచ్చారని నల్లపాడు పోలీసులు కోడ్ ఉల్లంఘన కింద కేసు నమోదు చేశారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో పర్యటించడం, రైతులకు అసౌకర్యం కలిగించడం, భారీగా జనసమీకరణ, నిబంధనలకు విరుద్ధంగా పర్యటన కారణాలుగా చూపి ఎన్నికల్ కోడ్ ఉల్లఘించినట్టు కేసులు నమోదు చేశారు. జగన్ పర్యటనకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయకుండా కొద్దిమంది మఫ్టీలో విధులు నిర్వహించారు. యార్డులో ప్రవేశించినప్పటి నుంచి తోపులాటలు జరుగుతున్నా పట్టించుకోలేదు. జగన్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది కొంత మేరకు కార్యకర్తలను, యువకులను నియంత్రించి ముందుకు తీసుకువెళ్లారు.



వివిధ సంఘాల నాయకులతో కలిసి సత్తెనపల్లిలో మీడియాతో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

పాలకులు విస్మరించిన సమస్యలపై పిడిఎఫ్ పోరాటం

- అన్ని రంగాల ప్రజల అంశాలనూ శాసన మండలిలో ప్రస్తావించాం
- ప్రత్యక్ష ఉద్యమాల్లోనూ పాల్గొని అరెస్టులు, కేసులు
- పోరాటాన్ని కొనసాగించేందుకు మళ్లీ గెలిపించండి
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి, మాచర్ల

పాలక పార్టీలు పట్టించుకోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించామని, పలు అంశాలపై ప్రభుత్వాలను ప్రశ్నించడంతోపాటు పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలం కృషి చేశామని కెఎస్ లక్ష్మణరావు చెప్పారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా మరోసారి పోటీ చేస్తున్న ఆయన తన ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పల్నాడు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మాచర్లలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, సంఘాల తదితర ప్రజా సంఘాల మద్దతు పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. 2007లో శాసనమండలిని పునరుద్ధరించిన నాటినుండి ఇప్పటి వరకు 14 మంది ఎమ్మెల్సీలం గెలుపొంది పిడిఎఫ్‌గా ఏర్పడి ప్రజాగళాన్ని శాసన మండలిలో, ఇతర ప్రభుత్వ వేదికలపై వినిపించామని చెప్పారు. చట్టసభల్లో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉండడంతోపాటు అనేక పోరాటాలకూ మద్దతుగా నిలిచి ప్రత్యక్షంగానూ పాల్గొన్నామని గుర్తు చేశారు. ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారా అరెస్టయ్యానని, కేసులూ నమోదయ్యాయని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ▶ 2లో



సరస్వతి భౌతికకాయం వద్ద సబ్‌కలెక్టర్ తదితరుల నివాళి

బతుకుల తల్లి సరస్వతి

- అవయవదానంతో పలువురికి నూతన జీవితం
- బ్రెయిన్ డెడ్ మహిళ కుటుంబం ఔదార్యం



సర్వస్వతి (ఫైల్)

ప్రజాశక్తి - మంగళగిరి

బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవాల దానంతో పలువురికి నూతన జీవితం ప్రసాదించినట్లయింది. ఆమె కుటుంబీకులకు వైద్యులు కృతజ్ఞతలు తెలపగా మహిళ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తామని తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహా ప్రకటించారు. వివరాల ప్రకారం.. విజయవాడలోని భవానిపురానికి చెందిన ముత్యాల సర్వస్వతి (54) ఈనెల 14న భవానిపురంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆమెను మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించగా 18న బ్రెయిన్ స్టెమ్ డెడ్ అని వైద్యులు నిర్ధారించారు. ఆమె అవయవాల దానానికి ▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



చికెన్‌పై అపోహలను తొలగించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఇతర జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ వినియోగంపై ప్రజల్లోని ఆందోళనలు, అపోహలు తొలగించేలా పశుసంవర్ధకశాఖ, పౌల్ట్రీ ఫార్మర్స్ సమన్వయంతో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఈ అంశంపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక శాఖాధికార్లు, ఏపీ పౌల్ట్రీ ఫార్మర్స్ ఫెడరేషన్ సభ్యులతో బుధవారం సమావేశమయ్యారు. అధికారులు, సభ్యులు కలెక్టర్‌కు పలు అంశాలను వివరించారు. జిల్లాలోని పౌల్ట్రీ ఫామ్స్‌లో బర్డ్‌ఫ్లూకు సంబంధించి ఇప్పటి వరకు కేసులేమీ నమోదు కాలేదని, కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఫౌల్ట్రీ ఫారమ్స్‌లో బయోసేఫ్టీ ప్రొటోకాల్స్ అమలవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ సోకిన ప్రాంతాల్లో కిలో మీటరు పరిధిలోని పౌల్ట్రీఫారమ్స్‌లోని కోళ్లను పూర్తిగా నాశనం చేయటంతోపాటు, 10 కిలోమీటర్లు పరిధిలోని పౌల్ట్రీఫారమ్స్‌లోని కోళ్ల రవాణాను పూర్తిగా నిలిపి వేశారన్నారు. ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ పరిస్థితి అదుపులో ఉన్నా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారం వల్ల చికెన్, కోడిగ్రుడ్లు వినియోగం గణనీయంగా ▶ 2లో

'గ్రీన్‌గ్రేస్' పనుల పర్యవేక్షణ లోపంపై చర్యలు

అధికారుల సస్పెన్షన్, పలువురికి షోకాజులు : కమిషనర్ - 2 లో



అధ్యాపకులతో మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని డాక్టర్ గేయానంద్ ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ బుధవారం గుంటూరు నగరంలో విస్తృత పర్యటన చేశారు. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, వివిధ ఇంజినీరింగ్ కాలేజీల్లో పర్యటించి కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజల తరపున, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారు ఉండాలని, అటువంటి కృషిని నిజాతీయిగా చేస్తున్న లక్ష్మణరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జాన్‌బాబు, ట్రెజరర్ వెంకట్రావు, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు కుమార్, సలీం, టి.ఆర్.రమేష్, సుబ్బారాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రిని కట్టుదిట్టంగా భద్రపరచాలి - 8 పే

'గ్రీన్‌గ్రేస్' పనుల పర్యవేక్షణ లోపంపై చర్యలు

అధికారుల సస్పెన్షన్, పలువురికి షోకాజులు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో గ్రీన్‌గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణ పనులకు వర్క్‌స్టాప్ ఆర్డర్ నోటీసు జారీ చేసినా, అంతర్గతంగా పనులు జరుగుతుండం, కేటాయించిన విధుల్లో పర్యవేక్షణ లోపంపై స్థానిక వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి, టిపిబిఓలను విధులను సస్పెండ్ చేసినట్లు నగర కమిషనర్ పి.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిపిఎస్, ఏసిపి, డిసిపి, సిటి ప్లానర్లలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. గ్రీన్‌గ్రేస్ అపార్ట్మెంట్ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకపోవడంపై జిఎంసి వర్క్స్ స్టాప్ ఆర్డర్ నోటీసు జారీ చేసి, స్థానిక పట్టణ ప్రణాళిక అధికారులను పనులు జరగకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించామని తెలిపారు. అనంతరం పనులు అంతర్గతంగా జరుగుతున్నాయని అందిన ఫిర్యాదుల మేరకు జిఎంసి అదనపు కమిషనర్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేశామని, కమిటీ ప్రాథమిక నివేదిక, మంగళవారం తమ క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత వర్క్ స్టాప్ ఆర్డర్ నోటీసు అందినా పనులు జరిగాయని నిర్ధారించామని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై స్థానిక వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి సిహెచ్.జగన్మోహనరావు, టిపిబిఓ కె.నిఖిల్ వంశీలను విధుల నుండి సస్పెండ్ చేశామని చెప్పారు. పర్యవేక్షణ అధికారులైన టిపిఎస్ సత్యనారాయణ, ఎసిపి రెహ్మాన్, డిసిపి సూరజ్ కుమార్, సిపి రాంబాబులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని, భవన యజమానిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రదర్శనలో అపశ్రుతి

ప్రజాశక్తి- దాచేపల్లి

పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొందరు గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. డిజే ఏర్పాటుతో నిర్వహిస్తున్న ర్యాలీలో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఒక గ్రూపునకు చెందిన వారు మరో గ్రూపు మీద రాళ్లు రువ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇరువురిని చెదరగొట్టారు. ఇరువర్గాలను ఎదుట పడకుండా చూడటంతో , అనంతరం ర్యాలీ తిరిగి కొనసాగింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీ.ఐ.భాస్కర్ బందోబస్తుని ప్రధానసెంటర్లో ఏర్పాటు చేశారు.



మాచర్లలో విలేకర్లతో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

పాలకులు విస్మరించిన సమస్యలపై పిడిఎఫ్ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కేటాయించిన స్థానాల్లోనూ రాజకీయ పార్టీలు పోటీ చేస్తు ఎన్నికలను డబ్బుమయం చేస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో పట్టభద్రులు మరింత చైతన్యవంతంగా ఆలోచించాలని కోరారు. తాను 14 ఏళ్లుగా ఎమ్మెల్సీగా ఉంటూ కృష్ణా గుంటూరు జిల్లాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన అంశాలను ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. పల్నాడు జిల్లాలో వరికపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరామని చెప్పారు. పాఠశాలల్లో ఖాళీలను భర్తీ, మౌలిక వసతుల కల్పనపైనా ప్రస్తావించానన్నారు. పంటలకు మద్దతు ధర, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగులు, మహిళల సమస్యలు, తాగునీరు తదితర అంశాలపై పోరాటాల్లో ఎప్పటికీ ముందుంటామన్నారు. అన్ని రంగాల మద్దతు ఉన్న తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు వివిధ సంఘాల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నం శ్రీనివాసరావు, వాలియా నాయక్, తాజుద్దీన్, ఎస్.ఆంజనేయులు నాయక్, పి.మహేష్, బి.మహేష్, వెంకట్రావు, సురేష్, రాజు, జ్యోతీష్‌కుమార్ పాల్గొన్నారు.

బాబు రాకతో మిర్చి ధరల పతనం

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రించేందుకు అవకాశం లేకపోవడం, రైతులతో ఆయన మాట్లాడే సమయంలో కూడా అసౌకర్యంగా ఉండంతో ఇబ్బందికరమైన వాతావరణంలో పలువురితో క్లుప్తంగా మాట్లాడి వెనుదిరిగారు.

రైతులను మోసం చేసిన చంద్రబాబు

ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మిర్చి ధరలు పడిపోయాయని అన్నారు. రైతులకు మేలు చేయకపోగా తమ ప్రభుత్వం అమలు చేసిన ఆర్‌బికేలు, ఈ-క్రాప్‌ను, పరీక్ష ల్యాబ్‌లను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. మిర్చి ధర రాకపోతే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సాయం అందించే ప్రయత్నాలే చేయడం లేదన్నారు. రైతులకు అందే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతపై తమ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు పరీక్షలు జరిగేవని, ఇందుకు 147 ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబుల్లో ఏర్పాటు చేశామని, ఇప్పుడు వీటిని గాలికొదిలేయడమే



కాకుండా ప్రైవేటుకు అప్పగిస్తున్నారని విమర్శించారు. కనీస మద్దతు ధరలు ఎంతో తెలియజేస్తూ ఆర్బీకేల్లో పోస్టర్లు ఉంచేవాళ్లమని, రైతులనుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కారానికి 14400, 1907 టోల్ ఫ్రీ నంబరు ఇచ్చామని గుర్తు చేశారు. ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ అన్నారని, రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయమిస్తామని నమ్మబలికారని, 9 నెలలవుతున్నా ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఉచిత పంటల బీమాను రద్దుచేశారని తెలిపారు. రైతు కన్నీరు పెట్టుకుంటే అది రాష్ట్రానికి అరిష్టమని, చంద్రబాబు గుంటూరు మార్కెట్ యార్డుకు వచ్చి, మిర్చి రైతులతో మాట్లాడి, వారికి బాసటగా నిలవాలని కోరారు. ప్రభుత్వమే మిర్చిని కొనుగోలుచేసి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

చికెన్‌పై అపోహలను తొలగించాలి : కలెక్టర్


(మొదటిపేజీ తరువాయి)

పడిపోయిందని తెలిపారు. చికెన్, క్రోడిగుడ్లు పూర్తిగా ఉడికించటం వల్ల వైరస్‌లు నాశనం అవుతాయని, వాటిని తినటం వల్ల వైరస్ సోకదని, సురక్షితమని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ప్రజల్లోని అపోహలను తొలగించేందుకు పశుసంవర్ధక శాఖ, వైద్యారోగ్యశాఖతో కలసి ఏపీ పౌల్ట్రీ ఫార్మర్స్ ఫెడరేషన్ ఫిబ్రవరి 21వ తేదీన చికెన్, ఎగ్ మేళాను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ చికెన్, ఎగ్ మేళా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, బర్డ్ ఫ్లూ వైరస్ కట్టడికి ముందస్తుగా ప్రభుత్వం సూచించిన బయోసెఫ్టీ ప్రొటోకాల్స్‌ను పౌల్ట్రీ ఫారమ్స్‌లో కచ్చితంగా అమలయ్యేలా పశుసంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఒ.నరిసింహరావు, ఏపీ పౌల్ట్రీ ఫార్మర్స్ ఫెడరేషన్ చైర్మన్ వై.సురేష్, సభ్యులు నాగేశ్వరరావు, కె.గిరిధర్, కిషోర్, వెంకయ్య, రాంబాబు, కిరణ్, జాకీర్ పాల్గొన్నారు.

బతుకుల తల్లి సరస్వతి

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబ సభ్యులు అంగీకరించడంతో రెండు కిడ్నీలు, లివర్, కళ్లను వైద్యులు సేకరించారు. కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి, ఒక కిడ్నీని ఎయిమ్స్‌కు, మరో కిడ్నీ, లివర్‌ను మణిపాల్ ఆస్పత్రికి పంపించారు. సరస్వతి భౌతికకాయానికి వైద్యులు, అధికారులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, ఎయిమ్స్ డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్, వంశీకృష్ణ, నేహా పాల్గొన్నారు.



అవయవాలను వివిధ ఆస్పత్రులకు తరలిస్తున్న సిబ్బంది

26న కోటప్పకొండకు రానున్న ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా త్రికోటేశ్వ రునికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వస్తారని సామాజిక మాధ్యమాలలో వార్తలు చక్కర్లు కొట్టాయి. కాగా బుధవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఇదే విషయాన్ని వెల్లడించారు. త్రికోటేశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు 26 న ముఖ్య మంత్రి వస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి వస్తే పోలీసు బందోబస్తు, మరో వైపు తిరునాళ్ళ, మరుసటి రోజు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తుకు సంబంధించి ఏర్పాట్లు పోలీసులకు సవాలుగా మారే అవకాశం ఉందని నిఘా వర్గాలు వెల్లడించాయి.పర్యటనపై అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR) AT NARASARAOPET, PALNADU DISTRICT DISPUTE No.156 /2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD.,
Chilakaluripet Branch
Rep by its Legal Manager/G.P.A.Holder
...Disputant.

VERSUS

1.Gella Linga Raju, S/o Yobu, Christain, aged 45 years, Business and R/o Nagarajupalli, Martur(MD), Prakasam(DT).
2.Galla Siva Nageswara Rao, S/o Seshaiah. Hindu, aged 28 years, Employee, W/as V.R.O. Ballikurava and R/o D.No.4-92A. Sc Colony, Nagarajupalli, Martur(MD), Guntur (DT).
3.Peram Subramanyam, S/o Venkateswarlu, Hindu, aged 47 years, S.G.T. Ballikurava (MD), Prakasam (DT) and R/o D.No.1-858, Santha Bazar, Chilakaluripet, Guntur(DT)
...Opponents

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.37,496/- you are hereby Summoned to appear to this court in person or pleader on 01-03-2025 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, 01-02-2025

DEPUTY REGISTRAR OF CHITS, Narasarao pet.

కార్మికుల కుటుంబాలకు పరిహారం అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ తరుపున అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచడానికి చర్యలు తీసుకుంటామని నగర నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగం ఔట్‌సోర్సింగ్ కార్మికులు జూటూరి వెంకటేశ్వరరావు, బంగారు సింహాద్రి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను బుధవారం కమిషనర్ ఛాంబర్‌లో అందించారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. జూటూరి వెంకటేశ్వరరావు, బంగారు సింహాద్రి కుటుంబ సభ్యులకు సాధారణ మరణానికి అందే ఎక్స్‌గ్రేషియా, మట్టి ఖార్చుల క్రింద రూ.2లక్షల చెక్కులను అందించారు. అలాగే జిఎంసి నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగాధిపతులను, సూపరిండెంట్లను ఆదేశించామన్నారు. కార్మికులు వారి సమస్యలపై అందించే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కిడ్నాప్ కేసులో నలుగురు నిందితుల అరెస్టు

ఒకరు పరారీ.. వివరాలు వెల్లడించిన త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు

ప్రజాశక్తి తెనాలి

కాకినాడ జిల్లాకు చెందిన వ్యక్తిని కిడ్నాప్ చేసి దాడి చేసిన ఘటనలో నలుగురు నిందితులను పట్టణ త్రీ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ ఎస్. రమేష్ బాబు వెల్లడించిన వివరాల పట్టణంలోని నందుల పేటకు చెందిన మన్నె మణిదీప్ గతంలో హైదరాబాదులో ఉండే వాడు. అతని వద్ద కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన జాన సతీష్ కొంతకాలం పని చేశాడు. దానికి సంబంధించి మణిదీప్ చెల్లించాల్సిన మూడునెలల జీతం బకాయి రూ.18వేలు చెల్లించలేదు. పని మానేసి వెళ్లిపోయిన బాధితుడు తరచుగా మణిదీప్‌కు జీతం కోసం ఫోన్ చేసేవాడు. ఈ నేపథ్యంలో ఈనెల 13న సతీష్ మణిదీప్‌కు ఫోన్ చేసి జీతం విషయంలో ఘర్షణ పడ్డాడు. మరునాడు ఉదయం వచ్చి డబ్బులు తీసుకోవాల్సిందిగా మణిదీప్ చెప్పడంతో సతీష్ తన మిత్రుడు డి ప్రశాంత్‌తో కలిసి 14న ఉదయం విజయవాడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అప్పటికే పథకం ప్రకారం మరో ఐదుగురితో అక్కడే ఉన్న మణిదీప్ తన కారులో వారిని ఎక్కించుకొని తెనాలి చేరుకున్నాడు. కారులోనే ఇద్దరిపై దాడికి పాల్పడి చంపేస్తామంటూ బెదిరించాడు. సుల్తానాబాద్‌లో నిందితుల్లో ఒకరికి చెందిన క్యాటరింగ్ షెడ్ వద్ద బంధించారు. సతీష్‌ను చంపాలనే ఉద్దేశంతో విద్యుత్‌షాక్ కూడా ఇచ్చారు. తిరిగి రాత్రి పదిగంటల సమయంలో వారిని గోతాలలో చుట్టి రైల్వే ట్రాక్‌పై పడేసేందుకు కారులో ప్రయాణమయ్యారు. త్రీటౌన్ స్టేషన్ సమీపంలోని ఫ్లైఓవర్ పైకి చేరుకోగానే లారీ అడ్డు రావడంతో కారు ఆగింది. వెంటనే బాధితులు ఇద్దరు కారు దిగి త్రీ టౌన్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ప్రకాశరావు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో నిందితులు మన్నే మణిదీప్, సుల్తానాబాద్‌కు చెందిన ఉప్పురంగారావు, కోట ప్రేమ్ చంద్, శలపాడుకు చెందిన పెనమలూరి ఆదం అలియాస్ చిన్నిని నందివెలుగు వద్ద అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు. కాగా ఈ కేసులో మరో నిందితుడు బచ్చలకూర రమేష్ బాబును అరెస్టు చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎస్ఐ ప్రకాశరావు, కానిస్టేబుళ్లు పి. మురళి కె బాబురావు ఎస్.జయకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రమేష్ బాబు


వివరాలు వెల్లడిస్తున్న సిఐ

పండ్ల వ్యాపారి హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి తెనాలి

పండ్ల వ్యాపారి హత్య కేసులో నింది తుడిని బుధవారం త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 16న తోపుడు బండిపై పండ్లు విక్రయించే షేక్ రబ్బాని చెంచుపేటలో హత్యకు గురైన సంగతి తెలి సిందే. స్థానిక స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ ఎస్ రమేష్ బాబు వివరాలను వెల్లడించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన డిఎస్‌పి బి.జనా ర్దన్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు పినపాడుకు చెందిన నిందితుడు షేక్ గౌస్‌బాషాను అరెస్టు చేశారు. గౌస్ బాషాకు భార్యతో విభేదాలు ఉన్నాయి. గౌస్‌బాషా భార్య సనా రబ్బానికి మేనకోడలు. భార్యను ఎనిమిదేళ్లగా గౌస్‌బాషా చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె మూడు నెలల కిందట పుట్టింటికి చేరింది. అయితే గౌస్ బాషా ఇబ్బంది పెట్టిన ప్రతిసారి రబ్బాని జోక్యం చేసుకొని సర్ది చెప్పేవాడు. మూడు నెలలుగా పుట్టింట్లో ఉంటున్న సన కాపురానికి రాకపోవ డానికి రబ్బాని కారణంగా భావించిన గౌస్ బాషా ఈనెల 16న నడిరోడ్డుపై రబ్బానిని కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. చికిత్స పొందుతూ రబ్బాని అదే రోజు మృతి చెందాడు. కుటుంబ సభ్యు ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. సమా వేశంలో ఎస్ఐ ప్రకాష్ రావు, కానిస్టేబుళ్లు పి మురళి, కె.బాబు రావు, ఎస్.జైకర్ పాల్గొన్నారు.

ముగ్గురు పశువుల దొంగలు అరెస్టు... 40 పశువుల స్వాధీనం

ప్రజాశక్తి - వెల్దుర్తి

ముగ్గురు పశువుల దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 40 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు గురజాల డిఎస్‌పి జయదేవ్ తెలిపారు. బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డి పురం గ్రామానికి చెందిన మక్కెన శంకర్ అనే రైతు గ్రామ శివారులలో ఉన్న తన ఎద్దులు కనిపించకపోవడంతో వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. స్టేషన్ ఎస్ఐ సమందర్ వలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. అందులో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా పశువులను తరలిస్తున్న కండ్లగుంట గ్రామానికి చెందిన సూదిని బోయిన ఏసుబాబు, గోసలం శ్రీకాంత్, కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఐనబోయిన శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేశారని తెలిపారు. వారి నుంచి దొంగిలించిన పశువులను స్వాధీన పరచుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. నిందితులకు పలు దొంగతనాలలోనూ పాత్ర ఉందని ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను ఆయా యజమానులకు అప్పగిస్తామన్నారు.సమావేశంలో మాచర్ల సిఐ షేక్ నజీర్ బాష, వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి, ఎస్ఐ తాలూకా రావ్ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి జయదేవ్

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి,రాజుపాలెం: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ కార్యాలయానికి కొంత దూరంలోని పొలాల వద్ద చోటు చేసుకుంది. మృతునికి 30 నుండి 35 సంవత్సరాలు ఉంటాయని తెలుపురంగు చొక్కా బ్లూ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని రైల్వేపోలీసులు తెలిపారు. వివరాలకు 7993507979కు ఫోన్ చేయాలని తెలిపారు.

మందు బాబులకు కోర్టు జరిమానా

ప్రజాశక్తి తెనాలి: మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురు వ్యక్తులకు కోర్టు జరిమానా విధించింది. పట్టణ వన్‌టౌన్ సిఐ వి.మల్లికార్జునరావు వివరాల మేరకు మద్యం సేవించి వాహనం నడుపుతున్న మైలా వేణుగోపాల్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్ గుప్త, పోతు ప్రసాద్ కుమార్‌పై కేసు నమోదు చేసి బుధవారం కోర్టుకు హాజరు పరిచారు. న్యాయమూర్తి పి. వివేక్ వర్ధన్ ఒక్కొక్కరికి రూ.10వేల జరి మానా, చెల్లించని పక్షంలో ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.



కెఎస్ లక్ష్మణరావును కలిసి మద్దతు తెలుపుతున్న సంపత్‌బాబు

కెఎస్ లక్ష్మణరావుకు ఎపిటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాల్సిన అవసరం ఉందని, ఆయనకు ఎపిటిఎఫ్-1938 సంపూర్ణ మద్దతు ఉంటుందని పల్నాడు జిల్లా అధ్యక్షులు బి.సంపత్‌బాబు అన్నారు. లక్ష్మణరావును బుధవారం కలిసిన ఆయన మద్దతు ప్రకటించడంతోపాటు విజయం కోసం కృషి చేస్తామని చెప్పారు. సంపత్‌బాబుతోపాటు, సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్ము కిషోర్, గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు చారిత్రాత్మక అవసరమన్నారు. పీడితుల పక్షాన మండలిలో గొంతెత్తి పాలక పక్షాలను ప్రశ్నించే సత్తా, సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు చేయగల స్పష్టమైన విధానం పిడిఎఫ్ అభ్యర్థులకే ఉందన్నారు. పట్టభద్రులు చైతన్యవంతంగా ఆలోచించి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - కారంపూడి



స్థానిక బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలను పల్నాడు డిఇఒ చంద్రకళ బుధవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులందరూ ప్రణాళికాబద్ధంగా సిద్ధమవ్వాలని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించడానికి వీలుగా ప్రత్యేక మెటీరియల్‌ను ఇప్పటికే అందించామని, దాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీల్లో సెయింట్ అన్స్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- మాచర్ల రూరల్



ఔరంగాబాద్‌లో ఇటీవల జరిగిన 68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పట్టణానికి చెందిన సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు మత్తే భూపేంద్ర కుమార్, మత్తే విజయలక్ష్మీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడంతోపాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. వీరి అభినందన సభ సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం నిర్వహించగా ప్రిన్సిపల్ సిస్టర్ మరియ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించి దేశానికి, రాష్ట్రానికి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సభలో సిస్టర్ శ్వేత, పిఇటీలు కుమార్, ప్రతాప్, ఉపాధ్యాయులు సంతోష్, వెంకట్, రత్నప్రకాష్, వినేష్, ప్రసాద్, కొండలు, నాగేశ్వరరావు, ప్రేమ్, మెర్సీ, సబిత, మధురవాణి, అనుషా పాల్గొన్నారు.

మంచికి సహకారం.. చెడుపై పోరాటం..

- నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు
- అన్ని రంగాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి
- ఎన్నికల ప్రచారంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు



ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యా రంగ పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకుల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల, నిరుద్యోగుల, పెన్షనర్లు, స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానాని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన పల్నాడు జిల్లాలతో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత సత్తెపల్లి పట్టణానికి వచ్చిన ఆయనకు న్యాయవాదులు, పలు సంఘాలు ఘన స్వాగతం పలికాయి. పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ శాసనమండలిని పునరుద్ధరించిన 2007 నుండి ఇప్పటివరకు పిడిఎఫ్ తరపున ఎన్నికైన 14 మంది ఎమ్మెల్సీలు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించామని చెప్పారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తాము మాత్రం నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. దీంతోపాటు అనేక ఉద్యమాల్లోనూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా తాము పాల్గొన్నామని గుర్తు చేశారు. పల్నాడు జిల్లాలో వరికపూడిసెల ఎత్తిపోతల పథకం నిర్మించాలని, పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, విద్యారంగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి తీసుకోవాల్సిన చర్యలపై శాసనమండలితోపాటు జెడ్‌పి సమావేశాలు, ఇతర వేదికలపైనా మాట్లాడానని చెప్పారు. 14 ఏళ్లుగా ప్రజాగళంగా వ్యవహరించిన తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి చిన్నశ్రీనివాసరావు, నాయకులు కిషోర్ కుమార్, వాలియా నాయక్, కాసిం ఫిరా, తాజుద్దీన్ విష్ణుమూర్తి, కె.శ్రీనివాసరావు, పోతులూరయ్య, పి.రమేష్‌బాబు, బాలశౌరిరెడ్డి, ఎ.రవీంద్రనాథ్ ఠాగూర్, విజయ కమల, వాసవి కన్యక, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్, ఉపాధ్యక్షులు జి.విజయ్‌కుమార్, నాయకులు పి.మహేష్, జి.మల్లేశ్వరి, డి.వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు గద్దె చలమయ్య, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, ఐ.లింగయ్య, న్యాయవాదులు పిన్నమనేని పాములయ్య, సయ్యద్ అబ్దుల్ రహీం, శ్రీనివాసబాబు, చేనేత కార్మిక సంఘం నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, పి.ప్రభాకర్, జి.సుసులోవ్, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్, సాయికుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని, నాయకులు జి.ఉమశ్రీ, డి.విమల, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బి.రామారావు, జె.లక్ష్మీనారాయణ, కె.బిఆర్‌జె.ప్రసాద్, రంగారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్వాడీల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో లక్ష్మణరావు మాట్లాడుతూ అంగన్వాడీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, వారి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాని, వాటి ఫలితంగానే ప్రభుత్వం మట్టి ఖర్చులకు రూ.15 వేలు మంజూరు చేసిందని, గ్రాడ్యుటీ రూ.లక్షన్నర ఇస్తోందని చెప్పారు. భవిష్యతక్ష పోరాటాల్లోనూ తాను పూర్తి అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీగా ఐదుగురు సిఎంలను చూశానని, మంచి చేస్తే సహకరించామని, తప్పు చేస్తే ప్రశ్నించి పోరాడామని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం చేసిన పోరాటాల్లో ఐదు సార్లు అరెస్టయ్యానని, రెండు కేసులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. పాఠశాలల విలీనానికి వ్యతిరేకంగా పోరాడామన్నారు. డిఎస్‌సి కోసం గత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో చర్చించి 6 వేల పోస్టుల మంజూరుకు కృషి చేశామన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు అందించాలని, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. రాష్ట్రంలోని సుమారు రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయులు ఏకమై యూనియన్‌గా ఏర్పాటై సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. సిపిఎస్ రద్దు, మెగా డీఎస్సీ, గ్రూప్ 2 ఉద్యోగాలు భర్తీ తదితర సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, కె.సాయికుమార్, లక్ష్మణ్, షేక్ ఖాశింపీరా, జమాల్, హనుమంతురావు, శ్రీనివాసరావు, సాంబశివరావు, ప్రసాద్‌రావు, టి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, భాస్కర్, హరిబాబు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులను లక్ష్మణరావు కలిసి ఓట్లు అభ్యర్థించారు. నారాయణపురంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పల్నాడు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికను ప్రభుత్వం దృష్టికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా తామే తీసుకెళ్లామన్నారు. కార్పొరేట్‌లను కాకుండా ప్రజల పక్షాన నిలబడే తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏపూరి గోపాలరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి- మాచర్ల

సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎమ్మెల్సీగా ప్రజా ఉద్యమాలే బలంగా సమస్యలపై పోరాటమే ఆయుధంగా పనిచేశానని, అవే నన్ను గెలిపిస్తాయని కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. మాచర్లకు వచ్చిన ఆయన పురపాలక సంఘం, పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పట్టభద్రులను కలసి ఓట్లు అభ్యర్థించారు.



ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఉద్యోగులను ప్రజా సంఘాల నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత రెడ్డి, నాయకులు బి.వెంకటేశ్వరరావు, సీతారామయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు మాస్టర్, కరిముల్లా, నాసర్‌బి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా క్రికెట్ జట్టుకు కె-రిడ్జ్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మండల కేంద్రమైన రాజుపాలెంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో నరసరావుపేట మండలం జొన్నలగడ్డ కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. సిహెచ్ విన్స్, బి.గౌతమ్‌రెడ్డి, జి.గౌతమ్ ప్రదీప్‌రెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో చిత్తూరు జిల్లా తుమ్మలకుంటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని ప్రిన్సిపల్ జి.బర్నబాస్ తెలిపారు. ఎంపికైన వారిని స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, పీడీ ఎం.కిషోర్‌బాబు అభినందించారు. ఆర్.బి డ్రాగన్స్ ఘటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అద్వర్యంలో గత ఆదివారం బాపట్ల జిల్లా అద్దంకి గీతా మందిరంలో జరిగిన కరాటే పోటీల్లోనూ తమ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పోటీల్లో 6 రాష్ట్రాలకు చెందిన 650 మంది విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు విజయం సాధించారన్నారు. వీరిని క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, పిఇటి మహిత, కరాటే కోచ్ శివకృష్ణ అభినందించారు.

పిల్లల భవిష్యత్‌కు సత్యసాయి విద్యావిహార్ బాటలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో విద్య ప్రాధాన్యత గురించి తెలియజే యాల్సిన అవసరం ఉందని సినీ నటులు కెవి ప్రదీప్ అన్నారు. పట్టణంలో 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తున్న సత్యసాయి విద్యా విహార్ వార్షికోత్సవాలు బుధవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మాచర్ల ప్రాంతంలో ఉచితంగా విద్యను అందించే లక్ష్యంతో పాఠశాలను స్థాపించి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించటం సాధారణ విషయం కాదన్నారు. 10వ తరగతి ఫలితాల్లోనూ నూరు శాతం ఉత్తీర్ణతపై పాఠశాల నిర్వహకులను, సిబ్బందిని అభినందించారు. పాఠశాలకు తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. కెసిపి జనరల్ మేనేజర్ వెంకట రమణ మాట్లాడుతూ 40 మందితో ప్రారంభమై 440 మంది విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించటంలో నిర్వహకులు విజయం సాధించారని చెప్పారు. విద్యతో పాటు క్రమశిక్షణ, మానవతా విలువలను కూడా నేర్పించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జె.శ్రీనివాసరావు, ఎ.అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉమామాధవ్, ఎస్.యల్లమంద, కె.నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమ గొంతుకకు అండగా నిలుద్దాం..

- పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు పెరుగుతున్న మద్దతు
- వాడవాడలా విస్తృతంగా ప్రచారం
- వివిధ వర్గాల నుంచి మద్దతు కూడగడుతున్న ప్రజా, కార్మిక సంఘాలు











పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని కోరుతూ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి
కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మంగళగిరి పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని చిన్న పంజా వీధి, కోనేరు సెంటర్, 12, 13 వార్డుల పరిధి, పాత మంగళగిరి ప్రాంతాల్లో జోరుగా ప్రచారం సాగింది. అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో ప్రశ్నించే లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి లక్ష్మణరావును చట్టసభలకు పంపాలని అభ్యర్థించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జేవీ రాఘవులు, పి.బాలకృష్ణ, వై.కమలాకర్, ఎం.బాలాజీ, ఎం.చలపతిరావు, కోటేశ్వరరావు, గోలి దుర్గాప్రసాద్, షేక్ జానీ బాషా, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతకు నిలువెత్తురూపం..

కొల్లిపర : నీతి, నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దంగా నిలిచి.. ప్రజా సమస్యల్ని శాసనమండలిలో ఎలుగెత్తిచాటే ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావును తిరిగి శాసనమండలికి పంపించాలని కోరుతూ మండల కేంద్రమైన కొల్లిపర, సిరిపురం గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివ, సాంబిరెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు గెలిపించుకుందాం..

తాడేపల్లి : కృష్ణా-గుంటూరు పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావును గెలిపించుకుంటామని తాడేపల్లిలో ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం నులకపేట, డ్రైవర్స్ కాలనీ, ఎర్రగడ్డ, రాజీవ్ కాలనీ, సుందరయ్య కాలనీ, నులకపేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వేముల దుర్గారావు, చెవిరి భర్తలో, బి.ఏసయ్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఓటర్లను కలిసి నిజాయితీకి ప్రతిరూపమైన లక్ష్మణరావుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, వై బర్న్ బాస్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి సెంటర్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.భక్తి రెడ్డి, కె.రామకృష్ణ, సీహెచ్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



వడ్డేశ్వరంలో జోరుగా ప్రచారం

తాడేపల్లి రూరల్ : పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు కాంక్షిస్తూ ప్రజాసంఘాల నాయకులు ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీగల శాసనమండలి అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు అని తెలిపారు. 2007 నుంచి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెర్షనర్లు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై శాసనమండలిలో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పాలకపక్షాలపై ఒత్తిడి తీసుకువచ్చి పనిచేసిన అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు, కౌలు రైతు సంఘం నాయకులు గుడిసె శ్రీనివాసరావు, గుడిసె ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ...

తుళ్లూరు :
ప్రజా సంఘాలు బలపరిచిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని అనంతవరం గ్రామంలో సీఐటీయూ రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడుతూ.. కేఎస్ లక్ష్మణరావు శాసనమండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, వైద్య ఆరోగ్య ఉద్యోగులు, కౌలు రైతులు, గురుకులాల సిబ్బంది సమస్యల పరిష్కారానికి గళం వినిపించారని తెలిపారు. లక్ష్మణరావు గెలుపు ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో పెరుమాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

పోతురాజు మరణం.. కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

ప్రజాశక్తి - దుగ్గిరాల
సిపిఎం సీనియర్ నాయకులు, పంచాయతీరాజ్ విభాగ మాజీ ఉద్యోగి చొక్కాకుల పోతురాజు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని.. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అన్నారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించిన పోతురాజు అంతిమయాత్ర బుధవారం దుగ్గిరాలలో జరిగింది. ఆయన స్వగృహం నుంచి బయలుదేరిన యాత్ర రైలుపేట, పసుపుమార్కెట్ యార్డు, రెండొంతెనల సెంటర్ మీదుగా శ్మశానవాటికికు చేరుకుంది. అంతకుముందు ఆయన భౌతికకాయంపై పార్టీ మండల నాయకత్వం పతాకాన్ని ఉంచింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ చొక్కాకుల పోతురాజు ఉద్యోగిగా ఉంటూనే సిపిఎం అభివృద్ధి కోసం పనిచేశారని, చివరి వరకూ పార్టీ సభ్యుడిగా ఉన్నారని తెలిపారు. ఆరోగ్యం సహకరించకపోయినా దుగ్గిరాల ప్రాంతంలో ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారని చెప్పారు. చివరి వరకూ పార్టీ సభ్యుడిగా కొనసాగాడన్నారు. ఆయన కుమారుడుని కూడా పార్టీవైపు నడిపారని తెలిపారు. సిపిఎం కొల్లూరు మండల కార్యదర్శి బి.అగస్టీన్ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా కృష్ణా జిల్లాలో పనిచేసినా అంతకుముందు దుగ్గిరాల ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారని అన్నారు. ఉన్నత విలువలతో వ్యవహరించారని చెప్పారు. అంతిమయాత్రలో సిపిఎం దుగ్గిరాల మండల కమిటీ నాయకులు ఎన్.యోగేశ్వరరావు, గుడిసె యోహాను, అమ్మిరెడ్డి, బుస్సా చిరంజీవి, పరుశురామ్, గద్దె రవీంద్ర, జి.శ్రీనివాసరావు, వల్లభనేని సురేష్, గీతావాణి, సిపిఎం గుడివాడ పట్టణ నాయకులు అరుణ పాల్గొన్నారు.



విప్లవ నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు



అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు



ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్-2025 నూతన డైరీని తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనాసింహ బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం సేకరించిన రాష్ట్ర మంత్రివర్గ వివరాలతోపాటు అన్ని ప్రభుత్వ శాఖల సమాచారాన్ని డైరీలో పొందుపరిచారు. సబ్ కలెక్టర్ సంజన సింహ డైరీ ఆద్యంతం తిలకించారు. జిల్లా నాయకులు కనపర్తి రత్నాకర్, అంబటి శ్యామ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవ సభ్యులు షణ్ముఖరావు, నాయకులు ఎస్.ఎస్ జాహీర్, సిహెచ్ చంద్రశేఖర్, అచ్యుత సాంబశివరావు, డి.కోటేశ్వరరావు, వేమూరు నాయకులు మేకల సుబ్బారావు, అత్తోట సంజయ్, సభ్యులు దేవరపల్లి నాగరాజు, దాసరి వెంకటేశ్వరరావు, ఉన్నాం భూషణం, వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



యూపీహెచ్‌సీని సందర్శించిన ప్రపంచబ్యాంకు బృందం

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీని బుధవారం ప్రపంచ బ్యాంకు బృంద సభ్యులు సందర్శించారు. వరల్డ్ బ్యాంకు కన్సల్టెంట్ గణేష్, మొహిర్ అహ్మదేవ్‌లు సందర్శించి యూపీహెచ్సీలోని ఓపి, ఈహెచ్ఆర్, నేషనల్ ప్రోగ్రామ్స్ అమలు, ఎన్కాస్ స్టాండర్డ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేట్ క్వాలిటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ యూపీహెచ్సీలో నాణ్యత ప్రమాణాలు, పనితీరును పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో వరల్డ్ బ్యాంకు కూడా సహాయం చేయాలని భావిస్తుందని, దేనికి సాయం అందిస్తే బాగుంటు ందనే విషయాలను కూడా వారు పరిశీలించారన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్వాలిటీ కన్సల్టెంట్స్ డాక్టర్ నరేంద్ర, వాసు, ఎన్యూహెచ్ఎం కన్సల్టెంట్ వేణు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



ప్రకటనకే పరిమితమైన జనగణన హామీ..

ప్రజాశక్తి-గుంటూరు: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జనగణన తక్షణమే చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చుట్టుగుంటలోని అసోసియేషన్ కార్యాలయంలో మీడియితో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 10 నెలలు కావస్తున్నా ఇంత వరకూ జనగణనపై స్పష్టత లేదన్నారు. 34 శాతం రిజర్వేషన్ కొనసాగింపుపైనా స్పష్టత లేదని, కేవలం ప్రకటనలకే పరిమిం అవుతుందన్నారు.రిజర్వేషన్ కొనసాగింపునకు, రాబోయే బడ్జెట్‌లో బిసిలకు తగిన కేటాయింపులు చేయాలన్నా జనగణన తప్పనిసరి అన్నారు. పదవుల్లో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే జనగణన చేయట్లేదని విమర్శించారు. తక్షణమే ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం బిసిలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు, రేపల్లె నియోజకవర్గం అధ్యక్షులు కె.వెంకటరావు, గాలిరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీతి ఆయోగ్ బృందం తనిఖీలు

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా

ప్రజాశక్తి-ఈపూరు
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్న తీరును పరిశీలించేందుకు కేంద్ర నీతి ఆయోగ్ బృందం సభ్యులు మండలంలోని కొచ్చర్ల గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను క్షేత్రస్థాయిలో మేనేజర్, కోఆర్డినేటర్ వికాస్ మాలేకర్ పరిశీలించారు. ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. పని దినాలు, వేతనాలపై ఆరా తీశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సడక్ యోజన, సామాజిక పింఛన్లు, డ్వాక్రా సంఘాలకు అందుతున్న పథకాలపై లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, పోషణ తదితర అంశాలపై వారితో ముచ్చటించారు. బ్యాంకు లింకేజీ రుణం ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులు నిర్వహిస్తున్న దుకాణాన్ని బృందం సభ్యులు సందర్శించి.. పొందుతున్న ఆర్థిక ప్రయోజనాలపై మాట్లాడారు. గ్రామ సచివాలయంలో సర్పంచ్ కోపెల దేవరాజ్, పంచాయతీ కార్యదర్శి వి.బాల నాయక్‌తో చర్చించారు. గ్రామ సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రభాకరరావు, ఈఓపిఆర్డి నాగేండ్ల రత్నం, బృందం సూపర్వైజర్ వి.సంధ్యారాణి, జి.సంధ్యారాణి, లక్ష్మి, పి.భానుచందర్, హనుమంతరావు పాల్గొన్నారు.


ఉపాధి హామీ పథకంలో ఫీడర్ ఛానల్ పనులను పరిశీలిస్తున్న నీతి ఆయోగ్ బృందం

కోటప్పకొండకు బ్యాటరీ వాహనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
కోటప్పకొండకు వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తులు కొండపై నుంచి దేవస్థానం వద్దకు వెళ్లేందుకు వీలుగా నరసరావుపేట పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకులు బ్యాటరీ వాహనాన్ని వితరణ చేశారు. ఈ వాహనాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రారంభించారు. కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా వృద్ధులు, దివ్యాంగుల కోసం వాహనాన్ని వితరణ చేసిన దాత రావెల జ్ఞాన కోటేశ్వరరావును అభినందించారు. నిత్యం అందుబాటులో ఉండే ఈ వాహనాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాడలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు, టిడిపి కడియం కోటి సుబ్బారావు, గుత్తా అంకమ్మ చౌదరి, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

జామాయిల్, సరుగుడు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట
సుబాబుల్, సరుగుడు, జామాయల్ పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక వనరైతుల సంఘం ఏపీ రాష్ట్ర సమితి అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి బాబురావు, వి.హనుమరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా సుబాబుల్, జామాయిల్, సరుగుడు కర్రరేటు బాగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపాడు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(ఏపీఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన యూకలిప్టస్ కలప వేలంలో అక్రమాలు జరుగుతున్నాయని, గుత్తేదారులు సిండికేట్‌గా మారి కారుచౌకగా టెండర్లను కొట్టేస్తున్నారని విమర్శించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పల్నాడు డివిజన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ-టెండర్లను రద్దు చేయాలని, ఈ విషయం పై నిరంత నిఘా ఉంచాలని కోరారు.

ఘనంగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ వార్షిక వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్
శ్రీ సత్యసాయి విద్యావిహార్ 19వ వార్షికోత్సవం, 4వ ఫౌండర్స్ డే వేడుకలు మాచర్ల పట్టణంలో బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా సినీ నటులు మోటివేషనల్ స్పీకర్ కె.వి.ప్రదీప్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ సరస్వతి ప్రదీప్ హాజరయ్యారు. సత్యసాయి సేవా సమితి ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఉమా మాధవ్, కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, సూరె ఎలమంద, కోలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఎ.ఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారిణి డి.సునీత మాట్లాడుతూ ప్రతి బి.ఫార్మసీ విద్యార్థి నాణ్యమైన ఔషధాలు తయారు చేసే ఉత్తమ ఫార్మసిస్టులుగా ఎదగాలన్నారు. కళాశాలల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో వినూత్న ఆలోచనలతో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలు అన్వేషించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్ రావు మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కళాశాలలో అందిస్తున్న బోధన, ఇతర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో ఫ్రెషర్స్ దే వేడుకలు ..
నరసరావుపేట పట్టణంలోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో 2024-25 విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యమ్.యస్ సుధీర్, పాలకవర్గ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు.

ప్రజలిచ్చిన షాక్ ట్రీట్మెంట్ సరిపోలేదా?

జగన్‌కు ప్రశ్నించిన జీవీ

ప్రజాశక్తి - వినుకొండ
పోలీసు అధికారులు, ఉద్యోగులపై జగన్ అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. 151 నుంచి 11 సీట్లతో ప్రజలు ఎప్పుడో అతడి బట్టలూడదీశారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని, ప్రజలు రోడ్డుపై నిలబెట్టినా బుద్ధిరాలేదని చురకలు వేశారు. హత్యలు, కిడ్నాపులు, దుర్మార్గాలు చేసినోళ్లను జైలుకెళ్లి మరీ ఎవరైనా పరామర్శలు చేస్తారా, జగన్ చట్టాల్ని గౌరవించేవాడైతే ఇలాంటి సంఘవిద్రోహ శక్తులను వెనకేసుకొస్తాడా అని తూర్పారాబట్టారు. ఇదే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మరోసారి జగన్ బట్టలిప్పడం ఖాయమన్నారు. వైసీపీ పాలనలో ఏనాడూ పోలీసులు, ఉద్యోగులను గౌరవించలేదని తెలిపారు. బుధవారం వినుకొండలో ఆయన మాట్లాడారు. పోలీసులపై జగన్ నోరు పారేసుకోవడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించలేమన్నారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా మారని జగన్.. ఇకనైనా భూమ్మీద నడిస్తే వాస్తవం కనిపిస్తుందన్నారు. జగన్‌ను నమ్మిన విశాల్ గున్నీ, పీఎస్ఆర్ ఆంజనేయులు, క్రాంతి రాణా టాటా పరిస్థితి ఏమైందో గమనించాలని సూచించారు. నటి జెత్వానీ, రఘురామకృష్ణంరాజు కేసుల్లో తప్పులు చేసిన అధికారులు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని, రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, గుట్కాలు, గంజాయి కనపడకుండా చేసిన పోలీసుల్ని శభాష్ అనాల్సింది పోయి దుర్భాషలాడడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పాలనలో పోలీసు విభాగంపై గౌరవం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బిజెపి నాయకులు లెనిన్, తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటలకు, ఉద్యాన తోటలకు స్థానికంగా తయారవుతున్న వర్మీ కంపోస్టు ఎరువును వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని నరసరావుపేట ఎంపిడిఓ టీవీ కృష్ణకుమారి సూచించారు. చెత్త సేకరణ కేంద్రంలో తడిచెత్త నుంచి వర్మీకంపోస్ట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని తెలిపారు. నరసరావుపేట మండలంలోని ములకలూరు గ్రామంలో చెత్త సేకరణ కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. కేంద్రంలో వర్మీ కంపోస్టు ఎరువు తయారవుతున్న విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తొట్టెలో వానపాములు వదిలిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ములకలూరు గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ లక్ష్యం మేరకు తయారు చేసేందుకు సంబంధిత అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. ములకలూరు గ్రామ రైతులు తాము సాగు చేస్తున్న పంటలకు వినియోగించుకోవాలన్నారు. చెత్త సేకరణ కేంద్రం ప్రాంగణంలో మొక్కలు పెంచి, పర్యావరణానికి దోహదపడాలని కోరుతూ మొక్కలు నాటారు. వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్ డి కె.నాగానంద్ , పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు పాల్గొన్నారు.

దుకాణాలపై మెరుపు దాడులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
లీగల్ మెట్రాలజీ, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం నరసరావుపేట పట్టణంలో పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. మల్లమ్మ సెంటర్ లోని దుకాణాలలో ప్యాకెడ్ కమెడిటీస్ యాక్ట్ ప్రకారం ముద్రలు సక్రమంగా ఉన్నాయా లేవా, తయారీ తేదీ, గడువు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి సక్రమంగా ముద్రించారా లేదా అనే అంశాలపై తనిఖీలు చేపట్టారు. షాపులో ఉన్న బస్తాల బరువు, బస్తాపై ముద్రించి ఉన్న బరువుతో సరిపోతుందో లేదో అని పరిశీలించారు. తూనికలలో తేడా ఉన్న షాపులపై కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ కొనుగోలుదారులు నష్టపోకుండా ఉండేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామన్నారు. నిబంధనలు పాటించని కంపెనీలు, షాపులపై కేసులు బనాయించామన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలసి అన్ని హోటళ్లు, రెస్టారెంటులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి. శివశంకర్, పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం సభ్యుడు నాగెండ్ల వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపిద్దాం..

ప్రజాశక్తి-చిలకలూరిపేట
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని మురికిపూడిలో గల జిల్లా పరిషత్ ఉన్నత హైస్కూల్ జరుగుతున్న శిక్షణ తరగతుల్లో ఉన్న అంగన్‌వాడీలను ఏపీ కౌలు రైతు సంఘం అధ్యక్షులు వై.రాధాకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు కలిశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.


అంగన్‌వాడీలను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పట్టణంలోని 16వ వార్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయగుప్తా, కపలవాయి ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి టౌన్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పట్టణంలోని 25వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద స్థానిక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యోగా సభ్యులు మాట్లాడుతూ శివాజీ వీరోచిత పోరాటలను కీర్తించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యోగ గురువు రమేష్, బాలాజీ స్వీట్స్ అధినేత బాలాజీ, అంకాళ్ల ప్రభుదాసు, శివాజీ ఫీరోజీ, పి.గోవిందు, విజయనరసింహాచార్యులు, వెంకోజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్టాల్ హైస్కూల్‌ను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక నగరంలెంలోని స్టాల్ బాలికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావటానికి పలు సూచనలు చేశారు. టెన్త్ పరీక్షలు విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయా లని సూచి ంచారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీ లించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

రిజర్వాయర్లను గడువు ప్రకారం శుభ్రం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని త్రాగునీటి రిజర్వాయర్లను నిర్దేశిత గడువు ప్రకారం శుభ్రం చేయాలని, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమీషనర్ రెడ్డిపాలెం రిజర్వాయర్, వెహికిల్ షెడ్, సంజీవయ్య నగర్ రోడ్ విస్తరణ పనులు, నవభారత్ నగర్, జెకెసి నగర్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివద్ధి పనులను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ రిజర్వాయర్లను నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయించి, శుభ్రం చేసిన తేదీ వివరాలను రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డుపై కనిపించేలా రాయాలన్నారు. రానున్న వేసవిని దష్టిలో ఉంచుకొని పైప్‌లైన్ లీకుల మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, ఎక్కడా తాగునీటి సరఫరా అందలేదనే ఫిర్యాదు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వెహికిల్ షెడ్‌ను, సంజీవయ్య నగర్ గేటు నుండి రెడ్డిపాలెం వరకూ చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, కళ్యాణరావు, సతీష్ కుమార్, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్‌ఖాన్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆర్‌విఐటి కాలేజీలో ఎమ్మెల్సీ ఓటర్లకు స్వీప్ అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

బుధవారం చేబ్రోలు తహశీల్దార్ కె.శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్సీ నోడల్ ఆఫీసర్లు జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, ఎంప్లాయ్‌మెంట్ అధికారి పాల్గొన్నారు. ఆర్‌విఐటి చేబ్రోలు కాలేజీలో నిర్వహించిన ఈ సమావేశంలో కాలేజీ అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది, విద్యార్థులు, చేబ్రోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశ అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద మానవ హారము ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఓటు ప్రాధాన్యత, ఆవశ్యకత, ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. సమావేశం చివరిలో విద్యార్థులు, కాలేజీ ఎంప్లాయీస్, మండలానికి చెందిన అన్ని శాఖల సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. డి.దుర్గాబాయి ఎంప్లాయిమెంట్ ఆఫీసు గుంటూరు సంజీవరావు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఇద్దరు ఎమ్మెల్సీ నోడల్ అధికారులు కె.శ్రీనివాస శర్మ, తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ బి.శ్రీనివాసరావు, లెక్చరర్ శ్రీ రామశేషు, ఆర్‌విట్ కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, వీఆర్వో, ఆఫీసు, ఎంపీడీవో, పోలీసుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అరటి పళ్లను పరిశీలిస్తున్న భాస్కర్‌రెడ్డి

రైతుబజార్‌ను తనిఖీ చేసిన సెక్రెటరీ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గల రైతు బజార్ను బుధవారం మంగళగిరి మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఏ. భాస్కర్ రెడ్డి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్లో 19 కూరగాయల స్టాల్స్, 9 డ్వాక్రా గ్రూపుల స్టాల్స్ ఉన్నాయని తెలిపారు. వీటిల్లో కూరగాయల నాణ్యత, రేట్లు, కొలతలు వినియోగదారులకు సక్రమంగా అందుతున్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. ధరల స్థిరీకరణ అంశాలను పరిశీలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి వై సురేష్ బాబు పాల్గొన్నారు.

మెదడు క్యాన్సర్ నివారణకు సులువైన వైద్య పరిశోధన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కొన్ని ఔషధాల కొత్త కలయిక ద్వారా గ్లియోబ్లాస్టోమా మల్టీఫార్మ్ (జిబిఎం)ను అదుపులో ఉంచడం ద్వారా ప్రాణాంతకమైన మెదడు క్యాన్సర్‌ను నివారించడానికి సులువైన మార్గాన్ని కనిపెట్టినట్లు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ బయోటెక్నాలజీలోని పరిశోధనా విద్యార్థిని సాహితి ఆర్.చామ తెలిపారు. బయోటెక్నాలజీ ఆచార్యులు డాక్టర్. ఎం. జానకి రామయ్య నేతృత్వంలోని పరిశోధనలు రెండు కీలకమైన జీవక్రియ మార్గాలైన హెచ్‌డిఎసి, జిఎల్‌యుటి ఇన్‌హిబిటర్‌లను ఉపయోగించడం ద్వారా గణనీయంగా ఫలితాలను మెరుగుపరుస్తాయన్నారు. (జిబిఎం), నాలుగవ గ్రేడ్ క్యాన్సర్, సాధారణంగా రోగ నిర్ధారణ తర్వాత 13 నుండి 15 నెలల మధ్య భయంకరమైన రోగ నిరూపణను కలిగి ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఎహెచ్‌డిఎ, టుబాస్టెటాయిన్ వంటి హెచ్‌డిఎసి ఇన్హిబిటర్లు కొన్ని (జిబిఎం) సెల్‌లైన్లలో వాగ్దానాన్ని చూపించినప్పటికీ, అన్ని సెల్‌లైన్లు సమానంగా స్పందించవని డాక్టర్ జానకి రామయ్య తన పరిశోధనలో నిరూపించబడిందన్నారు. ఇది ద్వంద్వ చికిత్స వ్యూహం పరిశోధనకు దారితీసిందన్నారు. హెచ్‌డిఎసి ఇన్హిబిటర్‌లను గ్లట్ ఇన్హిబిటర్‌లతో కలపడం వల్ల మెదడులో గ్లూకోజ్ రవాణాను నిరోధించవచ్చునన్నారు. ఈ కొనసాగుతున్న పరిశోధన నుండి ప్రారంభ ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని చెప్పారు. సంభావ్యమైన ఈ పరిశోధన ఫలితాలు ఎంతో ప్రమాదకరమైన క్యాన్సర్‌ను నివారించడంలో నూతన చికిత్సకు శ్రీకారం చుట్టినట్లయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్‌చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రోవైస్‌చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్ పాల్గొని విద్యార్థిని సాహితీని అభినందించారు.

అభ్యదయ కాలేజి ఆధ్వర్యంలో ఘనంగా కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అభ్యుదయ మహిళా కళాశాల ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని విజయం ఫంక్షన్ హాల్లో యూఫోరియా-2025 కల్చరల్ ఫెస్ట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు వివిధ రకాల టాలెంట్ షోలు, సాంస్కృతిక నృత్యాలు, డిజె కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎన్‌యు ప్రొఫెసర్ కె.రత్నషీలామణి ఆంగ్లభాష ప్రాముఖ్యత గురించి, మహిళల ఆత్మగౌరవం కాపాడుకోవటం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీప్తి నందమూరి మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచి గుర్తించి, దానిపై నిరంతర కృషితో గమ్యం చేరాలన్నారు. కళాశాల డైరెక్టర్లు బిఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణిదేవి యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమోంటోలు అందచేశారు.



బహుమతులు అందుకున్న విద్యార్థినులతో కళాశాల డైరెక్టర్లు



ట్రోఫీతో క్రికెట్ పోటీలో విజేతలు

యువ క్రికెట్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి చెంచుపేటలో యువ క్రికెట్ అకాడమీ 8వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. వ్యవస్థాపకులు మాలిక్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. స్పందన ఎడా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ ఎడా శామ్యూల్ రెడ్డి, కన్నెగంటిమురళి, పాలడగు సురేంద్ర హరిదాసు గౌరీ శంకర్, పెసర్లంక రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలిక్ జన్మదిన వేడుకలను క్రీడాకారులు నాగిశెట్టి సాయిచరణ్, షేక్‌అక్బర్, సాయిగోపి, వెంగళరావు నిర్వహించారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి చేబ్రోలు : మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో రెడ్డి వెంకటేష్ ఆర్థిక సహాయంతో శ్రీ రామ మున్సి పల్ హైస్కూల్‌లో పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి సాధించిన విజేతలకు చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటం, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు జామెంట్రీ బాక్స్, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పెన్నులు స్కూలు విద్యార్థులకు చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ లెక్చరర్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చరిత్రని గుర్తు చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ కాకుమాను లాజర్‌బాబు చరిత్ర నుంచి భావిపౌరులు అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంటుందని అలాంటి అంశాలకు సంబంధించి పోటీలు నిర్వహించిన మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు కార్యక్రమంలో ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయకుమార్ స్కూల్ స్టాఫ్ సిహెచ్ నాగశ్రీనివాసరావు ఎం.వి.గౌతమ్ ఎస్.కె.మౌలాలి జి.రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం ఉన్నా...సౌకర్యాలు సున్నా



మాట్లాడుతున్న సూరిబాబు తదితరులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని అనంతవరం వెంకటేశ్వరస్వామి ఆలయం టిటిడి నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఆదాయం లక్షల్లో ఉన్నా ఆలయంలో కనీస సౌకర్యాలు లేవని గ్రామానికి చెందిన బండ్ల సూరిబాబు, గొరిజాల శ్రీనివాసరావు, పోలు హరిబాబు, నరేంద్ర అన్నారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి 18 ఎకరాల భూమి ఉంద ని, రాజధాని నిర్మాణానికి భూమిని ల్యాండ్ పూలింగ్‌లో ఇవ్వడంతో ఏటా కౌలు రూపేణా రూ18 లక్షలు ఆదాయం వస్తున్నా ఆలయంలో కొద్దిపాటి అభివృద్ధి పనులు కూడా జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తుళ్లూరు ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించాక సదరు ఆలయాన్ని టిటిడిలో విలీనం చేయడంతో అలయం తిరుమల తిరుపతి దేవస్థానం స్థాయిలో అభివృద్ధి చేపడతారని ఆశించామనీ, అయితే ఎక్కడా అభివృద్ధి మచ్చుకైనా లేదని అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో ఇప్పటికి రెండుసార్లు దొంగతనం జరిగిందని, పోయిన నగలు, సొమ్ముతో పాటు నిందితులను పట్టుకోవడంలో టిటిడి అధికారుల్లో వీస మెత్తు చలనం కూడా లేదని మండిపడుతున్నారు. టిటిడిలో విలీనానికి ముందు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలతో పాటు ఆలయం అభివృద్ధి పనులు సంతప్తికరంగా జరిగేవని, విలీనం తరువాత ఆలయానికి నిర్లక్ష్యపు గ్రహణం పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెట్ల మార్గం లేదని, వసతి సౌకర్యాలు కూడా సంతృప్తికరంగా లేవని చెప్పారు. టిటిడి నిర్వాహకులకు స్థానికులతో సమన్వయం లేదని, అడిగేవారు లేరనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ, ప్రభుత్వం స్పందించి అనంతవరం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

78వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 78వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎంసుబ్బారావు, సిహెచ్ పిచ్చయ్య, డి నాగేశ్వరరావు, వై యహెూశోవా, కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె ఆదినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, ఈ నరసింహారావు, బి సూర్యప్రకాష్, గ్రహింతుల్లా, ఎస్ కే ఆరిఫ్, ఎస్ కే భాష, వై రమాదేవి ఎం శివకుమారి, సారమ్మ, టి దుర్గా భవాని, వి లక్ష్మి, డి రమణ బి సామ్రాజ్యం, ఎస్.కె ఇస్మాయిల్, యు రమణ, బిఏసోబు పాల్గొన్నారు.



పంపిణీలో సర్వ్ ట్రస్ట్ బృందం, జిజిహెచ్ సూపరింటెండెంట్

హెచ్‌ఐవి, లెప్రసి రోగులకు సరకులు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి

సర్వ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని 100 మంది హెచ్‌ఐవి బాధితులు, మరో 20 మంది లెప్రసి రోగులకు బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బియ్యం, కందిపప్పు, సబ్బులు, షాంపూలతో కూడిన సరుకుల కిట్‌ను వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్య వాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశాల ఏఆర్‌టి సెంటర్‌లో చికిత్స పొందుతున్న హెచ్‌ఐవి బాధితులకు పోషకాలు అందించాలన్న లక్ష్యంతో సర్వ్‌ట్రస్ట్ పని చేయటం హర్షణీయమన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ లీన లావణ్య మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అద్దంకి, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల్లోని హెచ్‌ఐవి బాధితు లకు సహాయం చేస్తున్నామని, నరసరావుపేటలో విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్య, మహిళలకు టైలరింగ్, మగ్గం నేర్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జునరావు, ఏఆర్‌టి సెంటర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అంకినీడు ప్రసాద్, ట్రస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ శాంతి ఆశిక, ఏఆర్‌టి కేంద్రం వైద్యులు డాక్టర్ రమ్యకృష్ణ, డాక్టర్ స్నేహశ్రీ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని 15 వార్డులో నిర్మాణంలో ఉన్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం, అధికారులు ముందుకు రావాలని బుధవారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సెక్రటరీ అరుణ్‌బాబు, ఎంటిఎంసి కమిషనర్ ఎస్.కే.ఆలీబాషకు రజక వృత్తిదారుల గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, గౌరవాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు చంద్రిక ఎంపిక

ప్రజాశక్తి మంగళగిరి



ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలో పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే సీనియర్ నేషనల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ పవర్ టీంమ్ కు మంగళగిరి చెందిన ఇంటర్నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ బొలినేని చంద్రిక ఎంపికయ్యారు. ప్లస్ 84 కేజీల విభాగం లో చంద్రిక ఎంపికైనట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొలినేని చంద్రిక పోటీల్లో పాల్గొనడానికి పంజాబ్ వెళ్ళారు. ఆమె ఈ పోటీల్లో బంగారు పతకం సాధించాలని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్.న్. వంశీకృష్ణ, అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ తదితరులు ఆకాంక్షించారని వారు పేర్కొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న రామ్ వీరపనేని, ప్రొఫెసర్ నాగభూషణం

విజ్ఞాన్స్-బౌలింగ్ గ్రీన్‌స్టేట్ యూనివర్సిటీ ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, యూఎస్ఏ ఓహియోలోని బౌలింగ్ గ్రీన్‌స్టేట్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని విజ్ఞాన్స్ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. బుధవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రీన్‌స్టేట్ యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ ఇంటిరిమ్ వైస్‌ప్రోవోస్ట్ ప్రొఫెసర్ రామ్ వీరపనేని, ఆర్కిటెక్చర్ అండ్ అప్లైడ్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ వేల్ మోక్తర్‌తో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన తమ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు బీజీఎస్‌యూతో కలిపి జాయింట్ డిగ్రీలను అందజేయవచ్చన్నారు. ఉదాహరణకు తమ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థి 3 ఏళ్లపాటు ఇక్కడ చదివి, 4వ సంవత్సరం కోర్సును బీజీఎస్‌యూలో చదవచ్చన్నారు. బీజీఎస్‌యూలో వచ్చే క్రెడిట్స్ ఆధారంగా చేసుకుని తమ యూనివర్సిటీ విద్యార్థికి యూజీ డిగ్రీను అందజేస్తామన్నారు. ఒకవేళ అదే విద్యార్థి 5వ సంవత్సరం కూడా బీజీఎస్‌యూలో ఉంటే వారికి బీజీఎస్‌యూ మాస్టర్స్ డిగ్రీను అందజేస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా యూఎస్ఏలో అక్కడే మరో మూడేళ్లపాటు ఉద్యోగం చేసుకోవడానికి కూడా అవకాశం లభిస్తుందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు, బీజీఎస్‌యూ అధ్యాపకులు కలిసి సంయుక్తంగా పరిశోధనలు, ప్రాజెక్టులు, ల్యాబ్‌లను కలిసి నిర్వహించుకుని సౌలభ్యం లభిస్తుందన్నారు. ప్రొఫెసర్ రామ్ వీరపనేని మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీలవైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వటమే ఈఒప్పందం లక్ష్యమన్నారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ కొల్ల, విజ్ఞాన్ యూనివర్సిటీ సిఇఒ డాక్టర్ మేఘన కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

తిరుమల గోల్డ్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో తిరుమల గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను బుధవారం ఉదయం సంస్థ అధినేత జి.సత్యన్నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 'షాప్-ఇన్-షాప్ మోడల్ ద్వారా కిస్నా జ్యువెలరీని పరిచయం చేస్తున్నట్టు తెలిపారు. కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీతో తాము భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు తెలిపారు. ఒకే చోట అద్భుతమైన డిజైన్ల అందుబాటులోకి తేవడం, నాణ్యత, నమ్మకంతో కూడిన ప్రీమియం ఆభరణాలను అందించేందుకు పలు మోడల్స్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్టు వివరించారు. కిస్నా జ్యువెలరీ రీజినల్ సేల్స్ మేనేజర్ మహేష్ గందాని, కిస్నా స్టేట్ హెడ్ నికుంజ్ కోరట్, ఏరియా సేల్స్ మేనేజర్ శైలేష్ కాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో

పోలీసులకు సిసి కెమెరాలు

ప్రజాశక్తి-గుంటూరు



సిసి కెమెరాలు అందచేస్తున్న అద్విక్

సామాజిక బాధ్యతలో భాగంగా గుంటూరు కాకాని రోడ్‌లోని కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 8 సీసీ కెమెరాల సర్వేలెన్సును బుధవారం పాతగుంటూరు పోలీసులకు హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, రీజనల్ సిఓఓ సుధాకర్ జాదవులు అందజేశారు. ఇన్‌స్పెక్టర్ వై.వి సోమయ్య, ఎస్సైలు ఎన్.సి.ప్రసాద్, ఎస్.కె.అబ్దుల్ రెహమాన్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాన్ని పోలీసు అధికారులు అభినందించారు.

పోలింగ్ సామగ్రిని కట్టుదిట్టంగా భద్రపరచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు



ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసిన తరువాత రిసెప్షన్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారులు తీసుకువచ్చిన బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్ రిసెప్షన్ కేంద్రాలు వద్ద నియమించిన ప్రత్యేక బృందాలు స్ట్రాంగ్‌రూంలో సక్రమంగా భద్రపరచాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ భద్రపరిచే స్ట్రాంగ్ రూం వద్ద రిసెప్షన్ కేంద్రంలో విధులు కేటాయించిన అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆర్ఒ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారుల నుంచి బ్యాలెట్‌బాక్స్‌లు, పోలింగ్ మెటీరియల్, స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్లు, ఇతర పోలింగ్ మెటీరియలు తీసుకోవటానికి, తీసుకున్న వాటిని స్ట్రాంగ్ రూంలో భద్రపరచటానికి పోలింగ్ బూత్‌ల వారీగా ప్రత్యేకంగా టీంలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జిల్లాకు ఒక టీం చొప్పున ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్స్‌లు తీసుకునేటప్పుడు సీల్ పూర్తి స్థాయిలో తనిఖీ నిర్వహించాలన్నారు. అదే విధంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీవో డిక్లరేషన్, పీవో డైరీ, పేపర్ సీల్ అకౌంట్ ఫారాల్లోకి ప్రతి కాలమ్ పరిశీలించి తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సజావుగా కొనసాగాలంటే రిసెప్షన్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ తీసుకునేటప్పుడే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అన్ని సరిచూసుకొని స్ట్రాంగ్ రూంకు తరలించేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌జేత, డిఆర్ఒ ఖాజావలి, డీటీసీ కె. సీతారామిరెడ్డి , డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రవికాంత్ పాల్గొన్నారు.

జగన్ పర్యటనలో భద్రతా వైఫల్యం

వైసిపి నేతల ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరు పర్యటనలో భద్రతా వైఫల్యం స్పష్టంగా కన్పించిందని వైసిపి నేతలు ఆరోపించారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్ వైసిపి కార్యాలయంలో బుధవారం సాయంత్రం మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, విడదల రజనీ, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపిలు నందిగం సురేష్, మోదుగుల వేణుగోపాలరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ కార్యాలయం నుంచి ముందస్తు సమాచారం ఇచ్చినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే జగన్ భద్రతను గాలికొదిలేశారని తెలిపారు. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్నా, కనీస బందోబస్తు కల్పించలేదన్నారు. మిర్చియార్డు లోపలకు పోలీసులు రాలేదన్నారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతోనే జగన్ పర్యటనకు పోలీసులు దూరంగా ఉన్నారన్నారు. జగన్ గుంటూరు పర్యటనపై ప్రభుత్వం భయపడిందని ఇందువల్ల ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపిందన్నారు. మిర్చి రైతుల గోడు ప్రజల దృష్టికి వెళ్తుందని ఆందోళనతో ఈ పర్యటనపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. వ్యవసాయంపై చంద్రబాబు నాయుడికి ఆది నుంచి చిన్నచూపేనన్నారు. మిర్చి రైతుల కష్టాలు స్వయంగా తెలుసుకునేందుకు జగన్ వస్తే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అబద్ధాలతో కాలక్షేపం చేస్తున్నారన్నారు. మూడు నెలలుగా ధరలు పడిపోతే వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేశారన్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది అన్ని పంటలకు ధరలు తగ్గాయా లేదో మంత్రి నేరుగా రైతుల వద్దకు వస్తే వారే చెబుతారన్నారు. జగన్ రైతుల వద్దకు వస్తే తప్పేమిటన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే ఉద్దేశం మాకు లేదన్నారు. మఫ్టీలో పోలీసులు డ్రోన్లు ఎగరేశారని ఆరోపించారు. జగన్‌కు మాజీ సిఎంగా జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉందని కానీ బుధవారం పర్యటనలో సెక్యూరిటీ ఇవ్వలేదన్నారు. అనుమతి తీసుకోలేదని చెబుతూ డ్రోన్ల ద్వారా వచ్చిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. జగన్‌కు భద్రత కల్పించడంలో వైఫల్యంపై డిజిపి సమాధానం చెప్పాలన్నారు. పార్టీ గుంటూరు నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు కళలు, క్రీడల్లోనూ రాణించాలి

దర్శకులు డాక్టర్ ఎం.ఎస్ చౌదరి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఎంఎస్ చౌదరి

విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతోపాటు కళలు, సాహిత్యం, క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ప్రముఖ చలనచిత్ర, రంగస్థల నటులు, దర్శక, రచయిత, గాయకులు డాక్టర్ ఎంఎస్ చౌదరి అన్నారు. హిందూ కళాశాల 90వ వార్షికోత్సవ వేడుకలు 'గ్రానైట్' పేరుతో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రంజిట్రోఫీ క్రికెట్ కెప్టెన్ షేక్.రషిద్ మాట్లాడుతూ తాను రాష్ట్ర జాతీయ స్థాయి క్రికెట్ ఆటగాడిగా గుర్తింపు పొందేందుకు తల్లిదండ్రులు స్నేహితులు గురువులు ఇచ్చిన ప్రోత్సాహమేనన్నారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ చెరువు రామకష్ణమూర్తి మాట్లాడుతూ 9 దశాబ్దాల కళాశాల సుదీర్ఘ చరిత్రలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య, సినీ నటులు గుమ్మడి వెంకటేశ్వరరావు, కళాతపస్వి కే విశ్వనాథ్‌తో పాటు వేలాదిమంది విద్యావంతులై దేశ విదేశాలలో అనేక రంగాలలో రాణిస్తూ కళాశాల కీర్తిని ఇనుపటింపు చేశారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 400కు పైగా క్రీడా, విద్యా పురస్కారాలు అందజేశారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎం.ప్రసాద్ అధ్యక్ష వహించగా, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎస్ దుర్గాప్రసాద్, పాలనా కోఆర్డినేటర్ కె.కాళిదాస్, ఐక్యూఏసీ డాక్టర్ పి వేణుగోపాల్, ప్రోగ్రాం కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో ముగిసిన నాటకోత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ పర్ఫార్మింగ్ గార్ట్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ ది ఇయర్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అనురంగు మంచ్ 2025లో భాగంగా బుధవారం మాస్టర్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ థియేటర్స్ విభాగం కూచిపూడి, భరతనాట్యం నృత్య ప్రక్రియలో విద్యార్థి కళాకారులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముకాభినయం, ఏకాంకికలో థియేటర్స్ విద్యార్థి కళాకారులు నైతిక విలువలు అన్న వివిధ అంశములు మీద ప్రదర్శనలు సాగాయి. మైమ్, స్కిట్ లను రూపొందించిన డాక్టర్ ఎంఎస్ చౌదరి తన సజనాత్మకతను చాటుకున్నారు. అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాల్లో భాగంగా వివిధ రాష్ట్రాలతో తలపడి గుర్తింపు పొందిన నాటికలు స్కిట్లు ఇతర రాష్ట్రాల నాటక ప్రదర్శనకు ఏమాత్రం తీసుకోకుండా చక్కటి ప్రదర్శనలు కొనసాగాయి. సాంకేతికంగా, దర్శకత్వ పరంగా, రచనపరంగా పలువురు మేధావుల్ని సైతం ఆలోచింపేట్లు చేసి మన్ననలు పొందుతూ ప్రదర్శనలు మూడు రోజులు కొనసాగాయి. దాదాపు 1500 మంది విద్యార్థులు ఈ మూడు రోజులు కార్యక్రమాన్ని తిలకించారని విభాగాధిపతి డాక్టర్ ఎల్వి భూషణ్ తెలిపారు.

ఐకమత్యానికి కళలు దోహదం

వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

కలలు విశ్వజనీయమైనవని విశ్వ చైతన్యాన్ని ఐకమత్యాన్ని కళలు ఎప్పుడూ ఆకాంక్షిస్తాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం లెక్చర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కళల్లో ప్రత్యేకమైనవి నాట్యమని అన్నారు. కుల మత ప్రాంత భాషలకు అతీతంగా అందరూ నాట్య శాస్త్రాన్ని అధ్యయనం చేసి సమున్నత వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న పీజీ ప్రవేశాల డైరెక్టర్, విద్యావిభాగాధిపతి ఆచార్య పి .బ్రహ్మాజీరావు మాట్లాడుతూ నాట్య శాస్త్రం నేటి అధునాతన సైన్స్ వంటిదని ఈ శాస్త్రాన్ని మరింత ప్రాచుర్యంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ప్రధానవక్త డాక్టర్ కె. దేవేంద్ర పిళ్ళై మాట్లాడుతూ సబీర్ గా మొదట ఆరంభమైన ఈ నాట్యం క్రమక్రమంగా భరతనాట్యంగా పరిణితి చెందిందని వివరించారు. నాట్య శాస్త్ర ఉత్పత్తిని నాట్య వికాసాన్ని నృత్య నాట్య మూల భేదాన్ని వివిధ నాట్య సాంప్రదాయాల్ని నాటి శాస్త్ర అంశాలను, కాలానుగుణంగా వస్తున్న మార్పులను వివరించారు. వివిధ రాజుల పాలనలో నాట్యం యొక్క స్థితిగతులను సాహిత్య చారిత్రక విశేషాలతో మేలవించి ప్రదర్శన పూర్వకంగా ప్రసంగించారు. నాట్యం వలన కలిగే శారీరక మానసిక ప్రయోజనాలను తెలియజేశారు. నేటి యువత ఉత్సాహంగా ఈ కోర్సును అభ్యసించాలని సూచించారు. విభాగాధిపతి ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ విభాగం పురోగతి నీ వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగం అతిధి అధ్యాపకులు డాక్టర్ విశ్వనాథ్ డాక్టర్ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.